నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి 1
ఆదివారం 19 మార్చి 2023

సొసైటీ చైర్మన్‌పై వీగిన అవిశ్వాస తీర్మానం

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ సొసైటీ చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్టు డీసీవో వసంత తెలిపారు. సొసైటీ చైర్మన్ కమలాకర్‌రావుపై అవిశ్వాస తీర్మానంపై శనివారం సమావేశం నిర్వహించగా.. ఏ ఒక్క డైరెక్టర్ హాజరుకాలేదు. దీంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయిందని, చైర్మన్‌గా కమలాకర్‌రావు కొనసాగనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ సుంకరి భూమయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-నవీపేట్

మండలంలో ఉపాధి హామీ, నర్సరీ మన ఊరు మనబడి పనులను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ శనివారం పరిశీలించారు. మండలంలోని అభంగపట్నం గ్రామంలో ఉపాధి హామీ, నర్సరీ పనులను పరిశీలించి ఉపాధి కూలీలకు సరైన సమయంలో కూలి డబ్బులు వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే మండల కేంద్రంలోని బాలుర పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాలలను పరిశీలించి బాలుర పాఠశాలలో పాఠశాల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. గ్రామానికి మొదటి సారు కలెక్టర్ విచ్చేయడంతో సర్పంచ్ ఏటీఏ శ్రీనివాస్ పూల బొకేతో స్వాగతం పలికారు. నవీన్ రాజా శాలువాతో కలెక్టర్ తో పాటు జడ్పీ చైర్మన్ ను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ సంగెం శ్రీనివాస్, లింగాపూర్ సర్పంచ్ సాయిలు, పితాంబర్, బుచ్చన్న గణపురం రవి తదితరులు ఉన్నారు.

ఒంటిపూటకు ఎగనామం

• పలు స్కూళ్లల్లో సాయంత్రం వరకూ తరగతులు

- ఒక్కో స్కూల్ ఒక్కోటైం
- 9వ తరగతి విద్యార్థులకు పది పాఠాలు

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి




రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఒంటిపూట బడులకు ప్రయివేటు స్కూళ్లు ఎగనామం పెడుతున్నాయి. ఉదయం 8.30 నుంచి 12.30 గంటల వరకు మాత్రమే తరగతులు నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ... ఒక్కో పాఠశాల ఒక్కో సమయాన్ని పాటిస్తున్నాయి. మొత్తంగా విద్యాశాఖ సూచించిన సమయపాలన ఏ ఒక్క పాఠశాల పాటించడం లేదు. పైగా కొన్ని పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా 9వ తరగతి వార్షిక పరీక్షలు ముగియకముందే.. అప్పుడే విద్యార్థులకు 10వ తరగతి పాఠాల బోధన ప్రారంభించాయి. సాధారణంగా వేసవి సెలవుల్లో ఇలాంటి తరగతులు నిర్వహిస్తారు. కానీ విద్యాశాఖ నిబంధనల ప్రకారం ఈ విధంగా అడ్వాన్స్ క్లాసులు నిర్వహించడం విరుద్ధం. కానీ ఈ యేడు వార్షిక పరీక్షలు ముగియకముందే 10 పాఠాలు ప్రారంభించడం గమనార్హం.

ఈ యేడాది ఒంటిపూట బడులను మార్చి 15వ తేదీ నుంచి అమలు చేయాలని విద్యాశాఖ ప్రకటించింది. అందులో భాగంగా ఉదయం 8.30 గంటల నుంచి 12.30 గంటల వరకు మాత్రమే తరగతులు నిర్వహించాలని స్పష్టం చేసింది. ప్రభుత్వ స్కూళ్లతో పాటు ప్రయివేటు, ఎయిడెట్ ఇలా అన్ని యాజమాన్యాలు ఈ సమయాన్ని ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేసింది. అయితే పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు కొనసాగుతాయని పేర్కొంది. కానీ జిల్లాలోని పలు ప్రయివేటు స్కూళ్ల ఈ సమయ పాలన పాటించడం లేదు. కొన్ని పాఠశాలలు 7.50 నుంచి ప్రారంభమై సాయంత్రం 4.30 నుంచి 5.30 వరకు తరగతులు నిర్వహిస్తున్నారు. విచిత్రం ఏమిటంటే తొమ్మిదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు పూర్తికాకుండానే అడ్వాన్స్ క్లాసుల పేరిట పదో తరగతి పాఠ్యాంశాల బోధన ప్రారంభించాయి.

కలెక్టరేట్‌లో ఫైల్ దొరికింది

- నవతెలంగాణలో కథనంతో అప్రమత్తత
- ఎంట్రీ లేకుండానే విద్యాశాఖకు ఫైల్
- అటెండర్‌ను పంపి తప్పించుకున్న వైనం

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి



'కలెక్టరేట్‌లో విద్యాశాఖ ఫైల్ మాయం' అంటూ నవతెలంగాణలో ప్రచురితమైన కథనంతో సంబంధిత సిబ్బంది అప్రమత్తమయ్యారు. కలెక్టర్ దృష్టి సారించకుండా ముందుగానే చూప్‌చాప్‌గా ఫైల్‌ను విద్యాశాఖకు పంపినట్టు తెలిసింది. అటెండర్‌తో శుక్రవారం సాయంత్రం ఫైల్ పంపినట్టు సమాచారం. అయితే ఈ ఫైల్ ఎంట్రీ నెంబర్లు లేకుండానే విద్యాశాఖకు పంపడం గమనార్హం.

పట్టణ గురుకుల పాఠశాలలో పోస్టుల భర్తీకి సంబంధించిన ఫైల్ మాయం అయ్యిందంటూ నవతెలంగాణలో 17వ తేదీన కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఉద్దేశపూర్వకంగానే ఈ ఫైల్‌ను మాయం చేసి పైరవీలు చేసినవారికి ఉద్యోగాలు ఇవ్వాలని పథకం పన్నిన విషయం తెలిసిందే. దీంతో ముందుగానే ఈ ఫైల్‌ను మాయం చేశారు. దీంతో నవతెలంగాణలో ఈ విషయంపై కథనం వెలువడటంతో సంబంధిత వ్యక్తులు అప్రమత్త మయ్యారు. సంబంధిత ఫైల్‌పై కలెక్టర్‌తో సంతకం చేయించి విద్యాశాఖకు పంపారు. అయితే ఆ ఫైల్ ఎంట్రీ నెంబర్ లేకుండానే విద్యాశాఖకు రావడం గమనార్హం. అసిస్టెంట్ కలెక్టర్ కార్యాలయం నుంచి వచ్చిందా? లేక కలెక్టర్ ఏట నుంచి వచ్చిందా? అన్నది సస్పెన్స్‌గా మారింది. ఇందులో అకౌంటెంట్ పోస్టును సీనియార్టీ జాబితా ప్రకారం భర్తీ చేయాలని, అసిస్టెంట్ కుక్ పోస్టులను రోస్టర్ పద్దతిలో భర్తీ చేయాలని కలెక్టర్ ఆదేశించినట్టు సమాచారం. అయితే ఈ ఫైళ్ల మాయం వెనుక ఎవరున్నది అన్నది అంతుచిక్కడం లేదు. దీనిపై జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశిస్తేనే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయి.

ప్రశ్న పత్రాల లీక్‌లో కేటీఆర్ పీఏ హస్తం

- పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆరోపణ
- కేటీఆర్‌ను క్యాబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్
- నేడు ఒక్క రోజు నిరుద్యోగ దీక్ష



మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నపత్కాల లీకులో కేటీఆర్ పీఏ తిరుపతి హస్తం ఉందనిపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కరీంనగర్ జిల్లాలో 100 మంది పైగా అభ్యర్థులకు గ్రూప్ వన్ లో వంద మార్కులు పొందిన విద్యార్థులు ఉన్నారని కేసు విచారణలో ఉండగా కేటీఆర్ ఈరోజు సమావేశం ఏర్పాటు చేసి ప్రవీణ్, రాజశేఖర్ మాత్రమే దోషులని ఎలా చెపుతారని ప్రశ్నించారు?. జోడో పాదయాత్రలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రశ్నపత్రాల లీకేజీ ఇప్పుడే కావడం లేదని, రాష్ట్రం ఏర్పాటు చేసిన నాటి నుంచి అవుతుందని అన్నారు. 2015 సంవత్సరంలో సింగరేణి ఉద్యోగుల ప్రశ్న పత్రాలు లీకు, 2016 లో సంవత్సరంలో ఎంసెట్ ప్రశ్న పత్రాల లీకు, 2017 సంవత్సరంలో సింగరేణి ఎలక్ట్రిసిస్ మెడికల్ పత్రాల లిక్, 2019లో ఇంటర్మీడియట్ పేపరు దిద్దడంలో లోపాలు చోటుచేసుకున్నట్టు తెలిపారు. గ్లోబరిన సంస్థకు కేటీఆర్ ఇంటర్మీడియట్ ప్రశాపతాలు దిద్దడానికి ఇచ్చారని, 2022లో విద్యుత్ శాఖలో జూనియర్ లైన్మెన్ ప్రశ్నపతాల లీక్, 2023టి ఎస్ పి ఎస్ సి ప్రశ్నపత్రాలు లీకుచేసి టీఎస్పీఎస్ నిర్వహించిన అన్ని ఎగ్జామ్స్ ని రద్దు చేస్తామని కేటీఆర్ ప్రకటించడ దురదష్టకరమని అన్నారు. వీటిపై సిట్టింగ్ జడ్జితో తో విచారణ జరిపించాలని, సిబిఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తూనే విద్యార్థులకు అండగా ఉంటామని రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలంలో నిరుద్యోగ నిరసన తెలుపుతామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మంత్రి షబ్బీర్ హలీ, సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి, మల్ రెడ్డి రంగారెడ్డి, అంజన్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు 'కడగండ్లు'

- ఉరుములు మెరుపులతో వడగండ్ల వాన
- ఈదురుగాలుల ధాటికి మామిడి తోటలకు తీవ్ర నష్టం
- పలుచోట్ల దెబ్బతిన్న వరి, మొక్కజొన్న

నవతెలంగాణ-పిట్లం

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల శనివారం అకాల వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో వడగండ్లు కురిసాయి. ఈదురుగాలులు వేగంగా వీచాయి. దీంతో పలు చోట్ల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈదురుగాలుల ధాటికి మామిడి కాయలు రాలిపోగా.. మొక్కజొన్న, వరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది.

ఉపరితల ప్రభావంతో మూడు రోజుల నుండి రాత్రి పగలు కురుస్తున్న అకాల వడగండ్ల వర్షాలతో రైతులు సాగు చేస్తున్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. పిట్లం మండల వ్యాప్తంగా రబీ సీజను గాను 8168 ఎకరాలలో జొన్న , 14,658 ఎకరాలలో వరి, 734 ఎకరాలలో మొక్కజొన్న పంటల సాగు చేపట్టగా.. జొన్న పంటకుకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముదిరిన జొన్నలు నల్లబారి పోతాయని , పాల దశలో ఉన్న జొన్న కంకులు గూగు పెరిగి దిగుబడులకు నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి పొట్ట దశలో , అక్కడక్కడ ఈనిన వరి కి వడగండ్ల , వర్షం దాటికి పొట్ట పగిలి పాల దశలో ఉన్న వడ్లు నేలరాలిపోయాయని రైతన్నలు దిగులు చెందుతున్నారు. అకాల వర్షాలతో మొక్క జొన్నకు అధిక తెగుళు సోకే అవకాశం ఉందని , లోతట్టు ప్రాంతాలు , నల్లరేగుడి భూములలో నీరు పట్టి మొక్కజొన్న పంట ఎర్రబారి పోవడంతో పంట మొత్తము చేతికందకుండా పోతోందని రైతులు ఆవేదన చెందుతున్నారు.



గాంధారిలో వడగండ్లు

పెద్దకొడప్‌గల్ : మండలంలోని శనివారం సాయంత్రం సమయంలో భారీగా వడగండ్ల వాన బీభత్సం సృష్టించాయి. ఒక్క సారి మేఘాలు కమ్ముకొని భారీ వర్షంతో పాటు వడగండ్లు భారీగానే కురవడంతో మామిడి కాయలు నెలకొరిగాయి. వడగండ్లు పడుతున్న సమయంలో జనాలు వాటిని ఎరుకున్నారు. ఇప్పటి వరకు కూడా ఇలాంటి వర్షంతో పాటు పెద్ద పెద్ద వడగండ్లు కురవడంతో ఇప్పటి వరకు గతంలో చూడలేదని జనాలు అంటున్నారు.

అకాల వర్షంతో రైతన్నకు నష్టం

గాంధారి : గాంధారి మండలంలో శనివారం సాయంత్రం ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షంతో పాటు వడగళ్ల వర్షం భారీగా కురవడంతో మండలంలోని వివిధ గ్రామాల్లో చేతికి వచ్చిన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. మొక్కజొన్న వరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారిగా భారీ వర్షం రావడంతో పంట పొలాల్లో ఉన్న వడ్లు, మొక్కజొన్న పంట వర్షానికి తడిసి ముద్దయింది. భారీ వర్షం కురవడంతో కొంతమంది రైతులు ఆనంద వ్యక్తం చేయగా మరికొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట ఎండిపోయే దశలో ఉన్న రైతులు బోర్లు ఎత్తిపోవడంతో నీరు అందించలేని దశలో ఉన్న రైతులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు. పంట చేతికొచ్చి మార్కెట్ కు తరలించే సమయంలో అకాల వర్షం కురవడంతో కొందరి రైతులకు నష్టం వాటిల్లింది.



పెద్దకొడప్‌గల్‌లో వడగండ్ల ఏరుతున్న స్థానికులు

వర్ని : ఉమ్మడివర్ని మండలం వ్యాప్తంగా శనివారం సాయత్రం వేళ భారీ వర్షం కురిసింది. వర్ని, మోస్రా, రుద్రూరు, చందూర్ మండలాల్లో కురిసిన వర్షంతో మామిడి తోటలకు, కూరగాయల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. పలు రేకుల నివాసాల వారి పై కప్పులు ఎగిరిపోయాయి.

తాటి చెట్టుపై పిడుగు



పిడుగుపాటుతో తాటిచెట్టుపై మంటలు

నవతెలంగాణ-నిజాంసాగర్

మండల కేంద్రంలో శనివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం భారీగా కురిసింది. ఉరుములు, మెరుపులతో వర్షం కురవడంతో వడగండ్లు కురుస్తాయోమో అన్నంతగా ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఇదిలా ఉండగా సుల్తాన్ నగర్ గ్రామ సమీపంలో తాటి చెట్టుపై పిడుగు పడటం ప్రజలు కన్నులారా చూసి భయంతో వనికిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఎవరికి ఎలాంటి అపాయం జరగక పోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

కార్పోరేట్‌లకు లాభాలు పేదలపై భారాలు



మాక్లూర్‌లో..

- వీటిపై ప్రశ్నించకుండా తెరపైకి మతోన్మాదం
- బీజేపీ మతోన్మాదం, కార్పోరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ప్రజాచైతన్య యాత్ర
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌లు ఆవిష్కరణ

నవతెలంగాణ-విలేకరులబృందం



నిజామాబాద్‌లో వాల్‌పోస్టర్‌లు ఆవిష్కరిస్తున్న నాయకులు



కామారెడ్డిలో..

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి కార్పోరేట్ అనుకూల విధానాలు అవలంభిస్తూ వారికి లక్షల కోట్ల రుణాలు మాఫీ చేస్తూ లాభాలు చేకూర్చి పేదలపై భారాలు మోపుతోందని సీపీఐ(ఎం) నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ వాటి నుంచి దృష్టి మరల్చేందుకు మతోన్మాదం ముందుకు తీసుకొస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేసేందుకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జన చైతన్య యాత్రలు చేపట్టినట్టు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 24న ప్రారంభమై కామారెడ్డి మీదుగా మెదక్ వెళ్లనుందని, పార్టీ శ్రేణులు, సానుభూతి పరులు, ప్రజలు, కార్మికులు, రైతులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు నిజామాబాద్, కామారెడ్డి జిల్లా కేంద్రాల్లో శనివారం వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు.

కంఠేశ్వర్ : నగరంలోని నాందేవ్ వాడలోని సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో జన చైతన్య యాత్ర గోడ ప్రతులను (పోస్టర్లను) శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా బిజెపి మతోన్మాదం, బిజెపి అనుసరించే కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా, ప్రజా సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం పేరుతో ఉద్యమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో నిర్వహించే జన చైతన్య యాత్రలో భాగంగా మూడవ జాత ఈ నెల 24న నిజామాబాదులో ప్రారంభమై ఉమ్మడి నిజామాబాద్ ఉమ్మడి మెదక్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాల్లో పర్యటించి ఆయా జిల్లా కేంద్రాల్లో బహిరంగ సభలను నిర్వహిస్తూ 29న హైదరాబాదులో ముగుస్తుందని తెలిపారు.

నిజామాబాద్‌లో ప్రారంభసభకు పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు ఏ విజయ రాఘవన్ (మాజీ ఎంపీ) ప్రారంభిస్తారని ఈ జన చైతన్య యాత్రలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ నాయకత్వం వహిస్తారని, వీరితోపాటు చుక్కా రాములు, పాలడుగు భాస్కర్, టి .సాగర్, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. 29న జరిగే ముగింపు సభకు పార్టీ అఖిలభారత భారత నాయకులు ప్రకాష్ కరత్ హాజరవుతారని అందువల్ల ఈ జన చైతన్య యాత్రను ప్రజలు ,ప్రజాస్వామికవాదులు పార్టీ సభ్యులు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పోస్టర్ ఆవిష్కరణలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, సబ్బని లత, ఎం .గోవర్ధన్, జిల్లా కమిటీ సభ్యులు పి సూరి, విగ్నేష్, మహేష్, ఆసిఫ్ పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకంగా చైతన్య యాత్ర

కామారెడ్డి టౌన్ : బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలను వ్యతిరేకంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టనున్న జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈనెల 24వ తేదీన జన చైతన్య యాత్ర కామారెడ్డి జిల్లా కేంద్రానికి రానుందని తెలిపారు. పార్టీ కార్యాలయంలో యాత్ర వాల్‌పోస్టర్‌లు ఆవిష్కరించి మాట్లాడారు. వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు కట్టబెడుతూ ప్రజలపై భారాలను మోపుతూ 23 కోట్ల మందిని పేదలుగా చేశారని దేశమంటే అంబానీ ఆదానిల సొత్తుగా మార్చేశారని దుయ్యబట్టారు. నూనెలు గ్యాస్ పెట్రోల్ డీజిల్ తో సహా అన్ని రకాల సరుకుల ధరలు రెండు మూడు రెట్లు పెంచారని, 2014లో 410 రూపాయలు ఉన్న గ్యాస్ ధర 1150 రూపాయలకు పెరిగిందని ఈ ధరల పెరుగుదల వల్ల కార్పొరేట్లకు వేల కోట్ల రూపాయలు లాభాలను పోగేసుకుంటున్నారని అన్నారు. లక్షల కోట్లు ఖర్చుపెట్టి బలోపేతం చేసిన ప్రభుత్వ రంగాలను ప్రైవేట్ కంపెనీలకు కార్పొరేట్లకు అమ్మేస్తూ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని గద్దెనెక్కిన బిజెపి ఉన్న ఉద్యోగాలను పీకేస్తున్నారని ధ్వజమెత్తారు. నిరుద్యోగ శాతం రోజురోజుకు దేశంలో పెరుగుతుంది ప్రజాస్వామ్య హక్కులను కూడా హరించేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకుందని బిజెపి ప్రభుత్వ పాలనపై విమర్శలు చేసిన మీడియా పైన కూడా ప్రజాస్వామ్యవాదుల పైన కూడా తీవ్రమైన దాడులను తెగబడుతున్నదని కావున బిజెపి సాగిస్తున్న పాలనను గద్దె దించేంతవరకు అందరూ కలిసి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. హక్కుల కోసం ఐక్యంగా పోరాడుదామని సామాజిక తరగతులపై కేంద్ర ప్రభుత్వ దాడిని ఎండాకడదామని ప్రజాస్వామ్యవాదు లందరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కోర్ కమిటీ సభ్యులు మోతి రామ్ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు, అరుణ్, నాయకులు రాజు, మల్లేష్, బీమ్లు, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

మాక్లూర్ : సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ నుంచి ప్రారంభించనున్న జనచైతన్యయాత్ర వాల్‌పోస్టర్లను మండలంలోని దాస్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు కొండ గంగాధర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బండారి ఎల్లయ్య, బండారి ఆనంద్, సంపంగి సాయిలు, శంకర్, గండ్ల నరసింహులు, రేపని దాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సోనియా రుణం తీర్చుకోవాలి

- షబ్బీర్‌అలీని గెలిపిస్తే.. రాష్ట్రంలో కాంగ్రెస్‌దే అధికారం
- టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి



మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

'మలిదశ తెలంగాణ ఉద్యమంలో అమరుడైన కానిస్టేబుల్ కిష్టయ్య ఈ ప్రాంతానికి చెందిన వాడే. కానిస్టేబుల్ కిష్టయ్య, శ్రీకాంత్ చారి, యాదయ్యతో అనేక మంది విద్యార్థులు ప్రాణాలను కోల్పోతున్న నేపథ్యంలో సోనియా తల్లి స్పందించి ఎవరు కూడా ప్రాణాలు కోల్పోవద్దని.. కాంగ్రెస్ పార్టీ చచ్చిపోతుందన్న విషయం తెలిసి కూడా తెలంగాణ ఇచ్చిన దేవత. తెలంగాణ ప్రజలు చిన్న సాయం చేసిన గుర్తుపెట్టుకొని, ఆ కుటుంబం శాశ్వతంగా చల్లగా ఉండాలని దీవిస్తారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి మనం రుణం తీసుకోవాల్సిన అవసరం వచ్చిందని' టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి అన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో శనివారం జోడో పాదయాత్ర కొనసాగింది.

వివరాలు మెయిన్‌లో..

చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని సాలంపాడ్ క్యాంప్ గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు కేవీకే శాత్రవేతలు డా.రాజ్ కుమార్, డా.సురేష్, డా.శ్వేత, విజయ్ కుమార్ శనివారం రైతులకు చిరు ధాన్యాల సాగుపై అవగాహన కల్పించారు. నేటి కాలంలో సంపూర్ణ ఆరోగ్యం కోసం రైతులు చిరుధాన్యాల పంటలు సాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ తూము అంజమ్మ, ఉప సర్పంచ్ శివరామరెడ్డి, సొసైటీ చైర్మన్ బ్రహ్మరెడ్డి, గ్రామ సెక్రెటరీ శైలజ, ఎంపీటీసీ వెంకట్రాం రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, రైతులు లక్ష్మిరెడ్డి, వ్యవసాయ శిక్షణ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఈనెల 26న మహారాష్ట్రలో బీఆర్ఎస్ మహాసభ

నవతెలంగాణ-బోధన్

మహారాష్ట్రలోని ఖందార్ తాలుకా లోహా గ్రామంలో ఈనెల 26వ తేదీన బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే భారీ బహిరంగ సభ కోసం శనివారం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, నాందేడ్ జిల్లా ఇంచార్జి బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ స్థల పరిశీలన చేసి వేదిక నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 26వ తేదీన ఖందార్ తాలూకాలోని లోహ గ్రామంలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభకు మహారాష్ట్ర, తెలంగాణ నుంచి పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శంకర్, మహారాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌లో రాజకీయ వాతావరణం

- పీసీసీ చీఫ్ రేవంత్ యాత్ర
- కేటీఆర్ జుక్కల్‌లో సభ
- పరస్పర విమర్శలు, ఆరోపణలు
- సీపీఐ(ఎం) భూముల కోసం పోరు

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి



ఉమ్మడి నిజామాబాద్‌లో రాజకీయ వాతావరణం వేడెక్కింది. రెండు ప్రధాన పార్టీల అధినేతలు జిల్లాలో పర్యటించారు. పరస్పర ఆరోపణలు, విమర్శలు చేసుకున్నారు. అదే సమయంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్సీ ఈడీ విచారణ సైతం జిల్లాలో అధికార పార్టీ శ్రేణులను ఆందోళనకు గురి చేసింది. అరెస్టు చేస్తారంటూ ప్రచారం సాగడంతో వాతావరణం గంభీరంగా మారింది. అందువల్ల కవిత పుట్టినరోజు వేడుకలు కూడా సాదాసీదాగా సాగాయి.

నిజామాబాద్ జిల్లాలోని బాల్కొండ నియోజకవర్గం నుంచి పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి హాత్‌సేహాత్ జోడో యాత్ర చేపట్టారు. కమ్మర్‌పల్లి మండలం నుంచి ప్రారంభమైన ఈ యాత్ర.. నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల గుండా బోధన్ నియోజకర్గం నుంచి నేడు కామారెడ్డి జిల్లాకు చేరింది. పీసీసీ చీఫ్ చేపట్టిన ఈ యాత్రకు కాంగ్రెష్ శ్రేణులు ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన రావడం గమనార్హం. జిల్లాలోని ప్రధాన అంశాలను లేవనెత్తుతూ ఆయా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏం చేస్తుందన్న విషయంపై రేవంత్ సూటిగా, స్పష్టంగా హామీలు గుప్పిస్తూ ప్రజలను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేశారు. అయితే ప్రజా స్పందన ఎలా రానుందన్న అంశం ఎన్నికలు వస్తే గానీ తేలదు. కానీ బాల్కొండ, ఆర్మూర్‌లో పసుపు రైతులకు ఊరట కల్పించే విధంగా కనీస మద్దతు ధర అంశాన్ని ప్రస్తావించారు. తాము అధికారంలోకి వస్తే 12 వేల మద్దతు ధర ప్రకటిస్తామని అన్నారు. అలాగే బోధన్ షుగర్ ఫ్యాక్టరీ, ధరల తగ్గింపు ఇలా ప్రధానమైన అంశాలను ప్రస్తావించారు.

ఇక నిజామాబాద్ అర్బన్‌లో మైనార్టీలను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేశారు. మైనార్టీ ఓటు బ్యాంకు బీఆర్ఎస్ నుంచి తమవైపు మళ్లించే ప్రయత్నం చేశారు. అందులో భాగంగా బీఆర్ఎస్ అధినేత హామీనిచ్చిన 12 శాతం రిజర్వేషన్ల హామీని ప్రస్తావించారు. కాంగ్రెస్ హయంలో అమలు చేసిన 4 శాతం రిజర్వేషన్లు మాత్రమే అమలు జరుగుతున్నట్టు వివరించే ప్రయత్నం చేశారు.పైగా బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే బీజేపీ ఖాతాలో వేసినట్టేననే వివరించే ప్రయత్నం చేశారు. పైగా నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.

ఇక జుక్కల్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. బహిరంగ సభ నిర్వహించారు. నాగమడుగు లిఫ్ట్ ఇరిగేషన్‌లో భాగంగా పిట్లంలో సభ నిర్వహించారు. ఈ సభలో బీఆర్ఎస్ చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూనే విపక్షాల పార్టీలను టార్గెట్ చేశారు. ఎమ్మెల్యే హన్మంత్ షిండేను మళ్లీ గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డిపై, కాంగ్రెస్ పార్టీపై విమర్శలు ఎక్కుపెట్టార. 54 యేండ్ల పాటు అధికారం చేపట్టి చేసిందేమీ లేదని, ఆ పార్టీ నాయకులు చెప్పిన మాటలు నమ్మొద్దని అన్నారు. ఇక బీజేపీపై, మోడీపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. మోడీ, ఈడీలకు భయపడబోమని అన్నారు. ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని, బీజేపీకి డిపాజిట్ కూడా దక్కనీయొద్దని సూచించారు.

కొనసాగుతున్న సీపీఐ(ఎం) పోరు..

భూమిలేని నిరుపేదలకు ఇండ్ల స్థలాల కోసం సీపీఐ(ఎం) నిజామాబాద్ జిల్లాలో చేపట్టిన పోరాటం కొనసాగుతోంది. ఇండ్ల స్థలాల కోసం ఎడపల్లి మండలం నెహ్రూనగర్‌లో పేదలతో కలిసి వేసిన గుడిసెల సంరక్షణ కోసం పోరాటం కొనసాగుతోంది. ఇటీవల ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సాగర్ సందర్శించారు. ప్రభుత్వం హామీనిచ్చినట్టుగా పేదలకు 120 గజాల స్థలాలు ఇవ్వకపోతే... ఆక్రమించుకున్న స్థలాల్లోనే ఇండ్లు నిర్మించుకుంటామని స్పష్టం చేశారు.

సాగునీరు వృథా

నవతెలంగాణ-వర్ని


వృథాగా పోతున్న నీరు

ఉమ్మడి వర్ని మండలంలోని రైతుల పంటలు పొట్ట దశలో ఉండడంతో నిజాంసాగర్ ప్రధాన కాలువ నుంచి నీటిని వదిలారు. ప్రధాన కాలువ నుంచి గ్రామాల్లోని నీరు పోయే కాలువలకు ఇరిగేషన్ అధికారులు మరమ్మతులు చేపట్టకపోవడంతో చెత్త చెదారం వచ్చి తూముల వద్ద నిలిచిపోయి కాలువ పైనుంచి నీరు పారుతోంది. దీంతో సాగునీరు మండలంలోని ఎస్ఎన్ పురం గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే సీసీ రోడ్డుపై నుంచి ఇండ్లలోకి నీరు చేరింది. నీటి వృథాపై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఇరిగేషన్ అధికారులు మాత్రం కాలువల మరమ్మతుల గురించి, నీటివృథా గురించి పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్పీకర్ ఆదేశాలు అనుసరించడం లేదని అధికారుల తీరు చూస్తే వృథాగా పోతున్న సాగునీరు సాక్ష్యం అని రైతులు, ప్రజలు అంటున్నారు.

సులేమాన్‌నగర్‌లో ఇటుక బట్టీలను తీసివేయాలి

పంచాయతీ సెక్రెటరీకి ఫిర్యాదు

నవతెలంగాణ-వర్ని

సులేమాన్‌నగర్‌లో ఇటుక బట్టీలను తీసివేయాలని పంచాయతీ సెక్రెటరీకి ప్రజలు శనివారం ఫిర్యాదు చేశారు. ఊరు చుట్టూ ఇటుక బట్టీలు అధికంగా ఉండడంతో పొట్టు, బూడిద గాలి ద్వారా ఇండ్లలోకి చేరి ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని, తక్షణమే పంచాయతీ సిబ్బంది ఇటుక బట్టీలను తొలగించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

అంతోద్యయపై తిర్మన్‌పల్లిలో గ్రామ సభ

నవతెలంగాణ-డిచ్‌పల్లి


గ్రామసభలో మాట్లాడుతున్న కార్యదర్శి

ఇందల్‌వాయి మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లి గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ ఆధ్వర్యంలో గ్రామ సభను శనివారం నిర్వహించారు. గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాలలు, రైల్వేస్టేషన్‌లో వాటి నిర్వహణ 2022-23కు సంబంధించిన సర్వే నిర్వహించినట్టు తెలిపారు. ఈ సర్వేలో ముఖ్యంగా గ్రామపంచాయతీలో లభ్యమయ్యే సేవలు, మౌలిక వసతులు, విద్య, వైద్యం మొదలగు పనులు, వాణిజ్య, వ్యాపార సముదాయాలు, పౌర సరఫరాల, ఆన్‌లైన్ సర్వీసెస్ పనులు అన్నింటిపై గ్రామంలో జరుగు సేవలను మిషన్ అంతోద్యయ సర్వేలో భాగంగా నిర్వహించి అన్ని వివరాలను తెలిపినట్టు వివరించారు. సమావేశంలో ఎంపీటీసీ చింతల దాస్, తిర్మన్‌పల్లి గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు ధర్పల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో అవగాహన

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని పిప్రి గ్రామ అంగన్వాడీ సెంటర్లో జిల్లా మహిళ శక్తి కేంద్రం ఆధ్వర్యంలో చిన్నారుల తల్లులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా అధికారిని స్వప్న మాట్లాడుతూ.. మహిళ చట్టాలు టోల్ నెంబర్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098 శక్తి సెంటర్, సుకన్య సమృద్ధి యోజన పథకం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ వెంకట రమణమ్మ, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

ఐదవ తరగతి ప్రవేశ పరీక్షకి గడువు పొడగింపు

నవతెలంగాణ-మోపాల్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గురుకులాలలో 2023-2024వ విద్యా సంవత్సరానికి ప్రవేశం పొందుటకై ఏప్రిల్ 23న నిర్వహించే ఐదవ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకొనుటకు మార్చి 20 వరకు గడువును పొడిగించినట్టు స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపల్ జి.మాధవి లత శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ కారణాలవల్ల ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని విద్యార్థులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

ఆలయ నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేస్తా

నవతెలంగాణ-డిచ్‌పల్లి


మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే

ఇందల్‌వాయి మండలంలోని లోలం గ్రామంలో గల మార్కండేయ ఆలయానికి రూ.5లక్షలను త్వరలోనే మంజూరు చేస్తానని ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. శనివారం ఒలంపిక్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యులు, ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్మోహన్, ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబరి మోహన్, ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్, ఇతర నాయకులతో కలిసి లోలం గ్రామంలోని మార్కండేయ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ, అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పద్మశాలీల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో పాటు ప్రజాప్రతినిధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆర్టీసీ చైర్మన్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ ఇప్పటికే గ్రామ అభివృద్ధికి కోట్ల రూపాయలను నిధులను మంజూరు చేసి అభివృద్ధి చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మమత శేఖర్, ఎంపీటీసీ డికొండ సరిత సుధీర్, సర్పంచ్, ఉపసర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షులు లోలం సత్యనారాయణ, రఘునథన్ రాము, బీఆర్ఎస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలివేరి గంగాధర్, పులి శ్రీనివాస్, సీనియర్ నాయకులు పాశం కుమార్, జలంధర్, డాక్టర్ గంగాదాస్, గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండారి రాజేశ్వర్, తులసిదాస్, గంగాధర్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

పంటల నమోదు పక్కాగా చేపట్టాలి

- జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్

నవతెలంగాణ-బోధన్


పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

మండలంలోని హంగర్గ గ్రామంలో జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్ వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వారి పరిధిలోని సర్వే నంబర్ల వారిగా శనివారం నమోదు చేసిన పంటల వివరాలను ఆయన క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించారు. రైతుల వేసిన పంటలు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు నమోదు చేసిన పంటలు సక్రమంగా ఉండాలని వారికి సూచించారు. అనంతరం మినుము విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. శ్రీనివాస్‌నగర్ రైతు పుట్ట బాబు పొద్దు తిరుగుడు పంట పొలాన్ని పరిశీలించి పంట ఎదుగుదలకు బోరాన్‌ను స్ప్రే చేయాలని, దాంతో గింజ నిండుగా వస్తుందని రైతుకు సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయధికారి సంతోష్, ఏఈఓ శ్యామల, రైతులు పుట్టబాబు, నరసరాజు ఉన్నారు.

కొనసాగుతున్న ఇందూరు తిరుమల బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-మోపాల్


బ్రహ్మోత్సవాల్లో పలువురు


యష్ మాస్టర్, తదితరులు

మండలంలోని నర్సింగ్‌పల్లి గ్రామంలో గల ఇందూరు తిరుమల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శనివారం సినీ ఇండస్ట్రీ ప్రముఖులు వచ్చి దర్శనం చేసుకుని ఆలయంలో సందడి చేశారు. బ్రహ్మోత్సవాల్లో దిగ్గజ దర్శకులు, నిర్మాతలు వంశీ పైడిపల్లి, హరీష్ శంకర్, పరశురాం, వెంకి అట్లూరి, బింబిసార వశిష్ఠ, వాసువర్మ, కిషోర్, శశి, యష్ మాస్టర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో ప్రముఖ నిర్మాత దేవనాథ జియర్ స్వామి, గంగోత్రి రామానుజ జియర్ స్వామి, ఆలయ ధర్మకర్తలు నర్సింహారెడ్డి దంపతులు, దిల్‌రాజు దంపతులు, శిరీష్ రెడ్డి దంపతులు , నర్సింహారెడ్డి దంపతులు, విజయ సింహారెడ్డి దంపతులు, హరీష్ దంపతులు, సర్పంచ్ సాయరెడ్డి, ఎంపీటీసీ రాములు, ఫోటో గంగాధర్, రవీందర్ యాదవ్, నర్సారెడ్డి, నరాల సుధాకర్, ప్రసాద్, రమేష్ భాస్కర్, లక్ష్మి, రాజేశ్వర్, సాయిలు, గంగా రెడ్డి, ప్రమోద్, అరుణ్, అరవింద్, భూం రెడ్డి, యాజ్ఞాచార్యులు లక్ష్మణాచార్యులు, సంపత్ కుమారాచార్య, రోహిత్ కుమారాచార్యా పాల్గొన్నారు.

సఫాయి కార్మికుడు కొంగర బాబు కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



ధర్నా చేపట్టిన నాయకులు

బీబీపేట సఫాయి కార్మికుడు కొంగర బాబు ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఐఎఫ్‌టీయూ కార్యదర్శి దాస్ అన్నారు. బాధిత కుటుంబానికి రూ.10లక్షల నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) కార్యాలయం వద్ద నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం డీపీఓ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ తెలంగాణలో ప్రధాన పాత్ర పోషిస్తూ ప్రజారోగ్యం కోసం తమ ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి, పని చేస్తున్న సఫారీ కార్మికులకు కనీస వేతనం లేక ఉన్న వేతనం నెలల తరబడి రాక ఇబ్బంది పెట్టడంతో కార్మికులు మనోవేదనకు గురి అవుతున్నారని తెలిపారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8500 వేతనం సకాలంలో చెల్లించాలని పీఎఫ్, ఈఎస్ఐ చట్టాలను కార్మికులకు వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసన ప్రదర్శనలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖాజా మొయినుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు భానుచందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జేపీ గంగాధర్, జిల్లా నాయకులు నారాయణ, సొప్పరి గంగాధర్, గోపి, నవీన్, రమేష్, రాజన్న, పాషా, కత్తి సుమన్, బండి పోచన్న, భూమన్న, నాగమణి, గంగక్క తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు

- పీసీసీ మాజీ అధికార ప్రతినిధి మార చంద్రమోహన్

నవతెలంగాణ-ఆర్మూర్

ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని పీసీసీ అధికార మాజీ ప్రతినిధి మార చంద్రమోహన్ అన్నారు. శనివారం పట్టణంలో కాంగ్రెస్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శుక్రవారం రాత్రి పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హాత్‌సేహాత్ జోడో యాత్రను విజయవంతం చేసినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ నియోజకవర్గానికి చేసిందేమీ లేదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సాయిబాబాగౌడ్, విట్టం జీవన్, కోలా వెంకటేష్, మీర్ మాజీద్, అజ్జు, జిమ్మి రవి, మందుల పోశెట్టి, మీసాల రవి, బాల కిషన్, పాషా పాల్గొన్నారు.

19న మెడికల్ క్యాంపు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని మల్లు స్వరాజ్యం ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్చి 19 (ఆదివారం) నాందేవ్‌వాడలోని ట్రస్టు భవనంలో ఉదయం 10 గంటల నుంచి ఉచిత హెల్త్ క్యాంపును నిర్వహిస్తున్నట్టు ట్రస్ట్ కార్యదర్శి కే. రామ్మోహన్‌రావు, కోశాధికారి ఈవీఎల్ నారాయణ తెలిపారు. జ్వరం, దగ్గు, శ్వాసకోశ వ్యాధులు, దమ్ము, బీపీ, షుగర్, తదితర రోగాలకు ఉచితంగా చికిత్స చేయనున్నట్టు వారు తెలిపారు. హెల్త్ క్యాంపులో ప్రముఖ ఛాతి, ఊపిరితిత్తుల వ్యాధి నిపుణుడు డాక్టర్ బి.రాజేశ్వర్, ప్రముఖ ఫిజీషియన్ భరత్ కుమార్, ప్రముఖ ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ రవీంద్రనాథ్ సూరి తదితరులు ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. వైరల్ వ్యాధులు ప్రబలుతున్న ఈ సమయంలో ఈ హెల్త్ క్యాంపు ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. బాధితులకు తక్కువ ధరలలో మందులను కూడా పంపిణీ చేస్తామని వివరించారు.

ఐదవ తరగతిలో ప్రవేశాలకు 20 గడువు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

4వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2023-24 విద్యాసంవత్సరానికి గానూ టీఎస్ డబ్ల్యూఆర్, టీటీ డబ్ల్యూఆర్, టీఆర్ఈఐ, ఎంజేపీటీబీసీడబ్ల్యు పాఠశాలల్లో 5వ తరగతిలో చేరే విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 20 చివరి తేదని, ఇప్పటివరకు ఎవరైనా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోకపోతే వారు వెంటనే వివరాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని డీఎస్‌డబ్ల్యూఆర్ఈఎల్ఎస్ నిజామాబాద్ జిల్లా కోఆర్డినేటర్ బి.సంగీత ఒక ప్రకటనలో తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని మంచిప్ప నుంచి అమ్రాబాద్ వెళ్లే మార్గంలో, అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యంను పట్టుకున్నట్టు ఎస్ఐ మహేష్ తెలియజేశారు. పోలీసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది కలిసి సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంను పట్టుకొని బస్సీ రంజిత్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు వివరించారు.

రేవంత్‌రెడ్డి పాదయాత్రలో ఎడపల్లి కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేపట్టిన జోడో పాదయాత్రలో భాగంగా శనివారం నిజామాబాద్ జిల్లాలో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకులు పాదయాత్రలో పాల్గొన్నారు. మండలాధ్యక్షులు ఇల్లందుల రంజిత్‌గౌడ్, విష్ణువర్ధన్‌గౌడ్, కర్ణాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ద్వితీయ ఆంగ్లం సెకండ్ పేపర్ ప్రశాంతం

నవతెలంగాణ-ధర్పల్లి

మండల కేంద్రంలోని మోడల్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో శనివారం ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఆంగ్లం సెకండ్ పేపర్‌ను పూర్తి చేశారని, ఆయా పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెంట్లు పి.సురేష్‌బాబు, రాజేంద్ర సాహులు తెలిపారు. పరీక్షా కేంద్రాన్ని జిల్లా హైపవర్ కమిటీ మెంబర్ రయోద్దిన్ అస్లాం తనిఖీ చేసినట్టు తెలిపారు. ఆయా సెంటర్లలో 12 మంది విద్యార్థులు గైర్హాజరు, పరీక్షా ప్రశాంతంగా జరిగినట్టు వారు తెలిపారు.

అంగన్వాడీ కేంద్రంలో పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు హేమమాలిని చిన్నారుల జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.

మహిళా రైతుకు సన్మానం

నవతెలంగాణ-ముప్కాల్

అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మండలంలోని వేంపల్లి గ్రామంలో శనివారం ఉదయం సర్పంచ్, మహిళ రైతు అయిన జక్క మల్లుబాయిని శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్పంచ్ అయిన మల్లుబాయి అటు రాజకీయాల్లో రాణిస్తూ ఇటు వ్యవసాయంలో కష్టపడుతూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నందు వల్ల ఆదర్శ మహిళ రైతుగా ఎంపిక చేసినట్టు రవీందర్ చెప్పారు. కార్యక్రమంలో చిట్టి పటేల్, ఆకుల నరేష్, మమ్మాయి గంగాధర్, గొల్ల గాంధీ, గ్రామ కార్యదర్శి రాజలక్ష్మి, గంగన్న, సంస్థ ప్రతినిధులు లింగాల హరీష్, ఆర్మూర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


మహిళా రైతును సన్మానిస్తున్న పలువురు

20న ఉమామహేశ్వరాలయంలో శివకళ్యాణోత్సవం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఇసన్నపల్లి లో వెలసిన శ్రీ ఉమామహేశ్వర దేవాలయం 26వ వార్షిక శివ కళ్యాణోత్సవాన్ని పుల్లన్న గారి గుడిలో సోమవారం ఉదయం 10 గంటల 45 నిమిషాలకు శతభిషా నక్షత్ర యుక్త వషభ లగ్న సుముహూర్తమున నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కపకు పాత్రులు కావాలని ఆలయ పాలకవర్గం కోరింది.

ఎంపీపీ దంపతులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

పెద్ద కొడప్ గల్ ఎంపీపీ ప్రతాపరెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ సందర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ తిర్మల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మౌనిక సాయి రెడ్డి, ఉప సర్పంచ్ విట్టల్, సొసైటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, నాయకులు హనుమంత్ రెడ్డి, ప్రేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.


ఎంపీపీ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే

ఉపాధిహామీ కూలీల సంఖ్య పెంచాలి


సమావేశంలో మాట్లాడుతున్న డీఎల్‌పీవో శ్రీనివాస్

నవతెలంగాణ-పిట్లం

పంచాయతీలలో ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంపొందించుటకు కృషి చేయాలి డిఎల్పీఓ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల పరిషద్ కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీల సమావేశం నిర్వహించారు. హరితహారం నర్సరీలపై దృష్టి సారించి మొక్కల పెరుగుదలకు కృషి చేయాలని సూచించారు. ఇంటి పన్నులను ప్రణాళిక బద్ధంగా వసూలు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో బ్రమ్మం, ఏపీవో శివ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల ప్రవేశాలకు 20 వరకు గడువు పొడగింపు

నవతెలంగాణ-రామారెడ్డి

నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులు, 2023- 24 విద్యా సంవత్సరానికి గురుకులంలో చేరడానికి ఈనెల 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు పొడిగించినట్లు ఉప్పల్వాయి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకొని, దరఖాస్తు చేయని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 23న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్టు తెలిపారు.

మానసిక వికలాంగులకు పరికరాలు పంపిణీ


పరికరాలు అందజేస్తున్న ప్రతినిధులు

నవతెలంగాణ-గాంధారి

జిల్లాలో దివ్యంగులైన పిల్లలకు అసెస్మెంట్ అంచనా ప్రకారం అర్హులైన అభ్యర్థులకు కామారెడ్డి జిల్లాలో మొత్తం తొమ్మిది మంది మానసిక దివ్యంగులకు నియపైడ్ సికింద్రాబాద్ సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ రుషికేశ్ ఆధ్వర్యంలో దివ్యంగులైన పిల్లలకు బరువు మిషన్, వరల్డ్ మేకింగ్, క్యాల్కులేటర్, చరవాని, గడియారం, పెగ్ బోర్డ్ లాంటివి వికలాంగులకు అవసరమయ్యే వస్తువులు, పరికరాలు శరనివారం జిల్లా కేంద్రంలో అందజేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, సెక్టోరియల్ అధికారి శ్రీపతి, వేణు, మనోహర్, నియపైడ్ సంస్థ ప్రతినిధి సంతోష్, రిసోర్స్ టీచర్స్ పెంటయ్య, సాయన్న, మణికంఠ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పరీక్షలు

నవతెలంగాణ-జుక్కల్/రామారెడ్డి/పిట్లం

మండలంలోని ప్రభుత్వ జూనీయర్ కళాశాలలో శనివారం నిర్వహించిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షకు 18 మంది విద్యార్థులు గైర్హాజరైయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ అరవింద్, అధ్యాపకుడు నాగారాజ్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. 203 మంది విద్యార్థులకు గాను 185 మంది పరిక్షలకు హజరయ్యారని తెలిపారు. పరిక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయిున, పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేశారని తెలిపారు.

రామారెడ్డి : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాలుగవ రోజు శనివారం ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 196 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, 193 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ప్రిన్సిపాల్ మధు శ్రీ వాత్సవ తెలిపారు.

పిట్లం : మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న వార్షిక పరీక్షలకు గాను నాలుగోరోజు ద్వితీయ సంవత్సరము ఇంగ్లీష్ పరీక్షకుగాను 236 మంది విద్యార్థులకు 225 మంది హాజరై 11 మంది విద్యార్థులు గైరాజరైనట్లు పరీక్షల చీఫ్ సూపర్ డెంట్ సురేష్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

కురుమ సంఘానికి ప్రొసీడింగ్ కాపీ అందజేత


ప్రొసీడింగ్ కాపీ అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ కురుమ సంఘానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఐదు లక్షల రూపాయల ప్రొసీడింగ్ కాపీని సదాశివనగర్ బీఆర్ఎస్ మండల నాయకులు కురుమ సంఘ సభ్యులకు శనివారం అందజేశారు. కురుమ సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశివనగర్ సొసైటీ చైర్మన్ కమలాకర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, సీనియర్ నాయకులు గాదరి అశోక్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పశుమిత్రులతో వెట్టి చాకిరీ తగదు

- కనీస వేతనం నిర్ణయించండి
- సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

పశుమిత్రుల వెట్టి చాకిరి బంద్ చేసి కనీస వేతనం నిర్ణయించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు శనివారం పశుమిత్ర కార్మికులు డీఆర్‌డీఏ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. జీవో 60 ప్రకారం కనీస వేతనం రూ.15,600 ఇవ్వాలని, ఎస్‌సీఆర్‌పీ డిపార్ట్‌మెంట్ కార్మికులుగా గుర్తించాలని నినాదాలు చేశారు. అనంతరం ఆఫీసు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుధాకర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కందారపు రాజనర్సి మాట్లాడుతూ 'రాష్ట్ర వ్యాప్తంగా 2500 మంది ఆడపడుచులు గత 8 సంవత్సరాలుగా మూగజీవాలకు ఉచితంగా పశుమిత్ర కార్మికులు వైద్య సేవలు అందిస్తున్నారు. వీరికి 8 సంవత్సరాలుగా ఒక రూపాయి ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకుంటున్నది. చాలామంది చదువుకున్న పేద మహిళలు. నైపుణ్యం గల వృత్తిని చేపట్టి ఒక రూపాయి వేతనం పొందకపోవడం చాలా దుర్మార్గం. అందుకని వీరిని సేర్ప్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల గుర్తించాలని, కనీస వేతనం అమలు చేయాలని' డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గుర్తింపు కార్డులు, యూనిఫామ్స్, గ్లోజులు, మెడికల్ కిడ్స్, ప్రయాణ ఖర్చులు, కృత్రిమ గర్భాదరణ శిక్షణ అందరికీ ఇవ్వాలని, ప్రతి ఒక్కరికి ఎలక్ట్రిక్ బైకులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చెయ్యకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ పశుమిత్ర వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీ లలిత, ప్రధాన కార్యదర్శి రోజా, కోశాధికారి సునీత, లావణ్య, పి సునీత, ఏ భవాని, సిహెచ్ లావణ్య, ఎల్ ప్రవళిక, శృతి, ఆర్ స్వరూప, పి మనుష, సవిత, కే ప్రవళిక, శ్రీలత, కే సవిత పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న పశుమిత్రలు, సీఐటీయూ నాయకులు

22 ప్యాకేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-సదాశివనగర్


పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సాగునీరు అందించే 22వ ప్యాకేజీ పనులను సదాశివనగర్ మండలం యాచారం గ్రామంలో టన్నెల పనులను, 220 సబ్ స్టేషన్ పనులను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే సురేందర్ శనివరం పరిశీలించారు. అనంతరం అధికారులతో 22 ప్యాకేజ్ పనులు సమీక్ష నిర్వహించారు. సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారుల ఆదేశించారు. ఏప్రిల్ నెలాఖరు వరకు సబ్ స్టేషన్ పనులు పూర్తి అవుతాయని అన్నారు. 22వ ప్యాకేజ్ ద్వారా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని మెట్ట ప్రాంతమైన సదాశివ నగర్ రామారెడ్డి గాంధారి తాడువాయి రాజంపేట మండలాల లో 97 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు.ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందక వర్ష ద్వారా పంటలు సాగుచేస్తూ బోర్లు ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇటీవల జరిగిన సమావేశంలో స్వయంగా ముఖ్యమంత్రి 22 ప్యాకేజీ పనులను పరిశీలించాలని ఆదేశించారని దీంతో పరిశీలించినట్టు తెలిపారు. పనుల పురోగతిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా నన్నారు. తన నియోజకవర్గంలోని రైతులకు సాగునీరు అందడానికి దృఢ సంకల్పంతో ఉన్నానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ముజీబ్, సీనియర్ నాయకులు మండల బి.ఆర్ యస్ అధ్యక్షుడు బోలిపెల్లి మహేందర్ రెడ్డి ఎం.పి.పి.గైని అనుసూయ జడ్పీటీసీ కమిలి నర్సింలు, యాచారం సర్పంచ్ లత, మార్కెట్ కమిటి అధ్యక్షుడు పుల్గం సాయిరెడ్డి, నాయకులు భూంరెడ్డి వడ్ల రాజేందర్ పాల్గొన్నారు.

రీసెర్చ్‌బేస్డ్ ఇంటర్న్‌షిప్‌కు ఎంపిక


బి.రాగవర్షిణి


కే.సంధారాణి

నవతెలంగాణ-సదాశివనగర్

సెంటర్ ఫర్ హ్యూమన్ సెక్యూరిటీ స్టడీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రీసెర్చ్ బేసడ్ ఇంటర్న్ షిప్ విత్ స్టైఫండ్ ప్రోగ్రామ్‌కు గురుకుల డిగ్రీ మహిళా కళాశాల మర్కల్ నుండి బి.జడ్.సి ద్వితీయ సంవత్సరం చదువుతున్న బి. రాగవర్షిణి, ఎం.పి.సి ద్వితీయ సంవత్సరం చదువుతున్న కే.సంధ్యారాణి ఎంపికైయ్యారు. ఇంటర్నల్ సెక్యూరిటీ, ఎక్స్‌టర్నల్ అఫైర్స్ ఆఫ్ ఇండియా అనే అంశాలపై శిక్షణ పొందనున్నారని, ఇలాంటి మంచి ప్రోగ్రామ్‌కు ఎంపికైనందుకు విద్యార్థులిద్దరిని కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. రాధిక, వైస్ ప్రిన్సిపాల్ పి మాణిక్యరేఖ, కెరీర్ గైడెన్స్ సెల్ కో ఆర్డినేటర్ ఎస్. చంద్రిక లతో పాటు కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

గ్రామాలభివృద్ధి బీఆర్ఎస్ లక్ష్యం

- ఎంపీపీ గాల్ రెడ్డి


సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-భిక్కనూర్

గ్రామాల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమని ఎంపీపీ గాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలం లోని మోటాట్‌పల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద మంజూరైన 10 లక్షల రూపాయలతో గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ రాజేశ్వరి రాజిరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సహకారంతో నూతన గ్రామపంచాయతీ మోటాటి పల్లిలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరపున ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ నరసింహరెడ్డి, జెడ్పీటీసీ పద్మ నాగభూషణం గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ భగవంతు రెడ్డి ఎంపీటీసీ ల ఫోరం మండల అధ్యక్షుడు దాయరి సాయిరెడ్డి, తిప్పాపూర్ సొసైటీ చైర్మన్ ఏనుగు వెంకట్ రెడ్డి, మాజీ సొసైటి చైర్మన్ వంగేటి నర్సారెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు భిక్షపతి, వార్డు సభ్యులు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ మెంబెర్స్ బోయిని కోటయ్య, సూరెడ్డి గోపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చంద్ర శేఖర్, గ్రామ పెద్దలు భూం రెడ్డి,సిద్ధరాములు, కొటయ్య,నర్సారెడ్డి ప్రజలు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి ఆర్థిక సహాయం


ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వంక అంజయ్య రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎంపిడిఒ అనంతరావు, ఎంపీఓ ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 15వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనంతరావు, పంచాయితీ కార్యదర్శులు దయాకర్, సదాశివ, రామకృష్ణ, ప్రశాంత్, రేణుక సౌజన్య,సౌందర్య, లక్ష్మి, లావణ్య, సుమలత, మండల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అంతకుముందు మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్ వంక అంజయ్య మృతికి సంతాపంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్ లు హాజరై శ్రద్ధాంజలి ఘటించారు.

తెగుళ్ల నివారణపై అవగాహన

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని రాంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ క్షేత్రస్థాయిలో వెళ్లి పంటలను పరిశీలించారు. రాంపూర్ గ్రామ పంచాయతీలో వరి పంటను క్షేత్రస్థాయిలో సందర్శించి వరి పంటపై ఆశించే తెగుళ్ల యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. ఇందులో ముఖ్యంగా రైతులకు వరిలో అగ్గి తెగులు నివారణ గురించి రైతులకు తెలియజేసినటుట తెలిపారు. అగ్గి తెగులును గమనించిన వెంటనే ఎకరాకు 15 కిలోల పొటాషియం ఇసుకలో కలిపి పంటకు చల్లడం ద్వారా పంటకు రోగ నిరోధక శక్తి పెరిగి అగ్గి తెగులును తట్టుకునే శక్తి పంటకు రానున్నట్టు తెలిపారు. నివారణ కోసం ట్రై సైక్లోజోల్ 120 గ్రాములు ఎకరాకు లేదా ఐసో ప్రోతలిన్ 300 మిల్లీ లీటర్లు ఎకరాకు లేదా కాసుగమైసిన్ 500 మిల్లీలీటర్లు ఎకరాకు రెండు వందల లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ నవ్య, సర్పంచ్ హనుమవ్వ కిషన్ , లక్ష్మి, మాన్య, సబ్రుత తదితరులు ఉన్నారు.



పంటలు పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి


వాహనదారులకు సూచనలిస్తున్న ఎస్ఐ

నవతెలంగాణ-దోమకొండ

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ సుధాకర్ అన్నారు. దోమకొండ మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంతంలో ఆటో డ్రైవర్‌లు, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ క్రైమ్‌పై అవగాహనా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్, ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని, సూచించారు. సైబర్ క్రైమ్ పై ప్రతి ఒక్కరు అవగాహనా ఉండాలని, తమ ఫోన్ నెంబర్ కు వచ్చిన మెసేజ్ లను ఎవరికీ చేపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌లు రమేష్, లింగం తదితరులు ఉన్నారు.

ఐక్యతగా ఉంటేనే సంఘానికి బలం

నవతెలంగాణ-జుక్కల్


మాట్లాడుతున్న నర్సింలు

జుక్కల్ మండల కేంద్రంలో మార్కేండేయ మందిరంలో పద్మశాలీ సంఘం ఆత్మీయ సమ్మేళనం శనివారం నిర్వహించినట్టు హన్మండ్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షుడు సిరిగాద లక్ష్మీ నర్సింహులు , కార్యవర్గ సభ్యులు పాల్గొన్నట్టు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు నర్సింలు మాట్లాడుతూ ఒకరి అవసరాలు ఒకరు తీర్చుకోవడం తోనే సంఘంలో ఐక్యత ఏర్పడుతుందని, గ్రామ స్థాయిలో అందరికి న్యాయం జరిగేలా రూపకల్పన చేస్తున్నామని అన్నారు. తాను రోటరి క్లబ్ చైర్మన్‌గా ఉన్నందున మండల కేంద్రంలో వైద్యశిబిరాలు, వికలాంగులకు సేవ, ఉచిత పరికరాల పంపిణి చేస్తానని తెలిపారు. చేనేత శిక్షణకు వెళ్లే వారికి అవకాశాలు కల్పిస్తామని, సంఘం అభివృద్ధికి, మార్కెండేయ మందిరాల కృషి చేస్తామని తెలిపారు. జుక్కల్ మండలంలో చేపట్టే కార్యక్రమాలను జిల్లా సంఘం వారికి మండల సంఘం సభ్యులు ఉప్పలంచ్ వార్ శంకర్, కౌలాస్ బోడ సాయులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గోవర్ధన్, ప్రదాన కార్యదర్శి బొమ్మెర రాజయ్య, వెంకట నారాయణ, జుక్కల్ సంఘం నాయకులు యూ. హన్మండ్లు, మెర్గే పండరి, యూ. రమేష్, దోమల్ వార్ సుభాష్, వెంకటి, జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.


సర్పంచ్‌ను సన్మానించిన ఉపాధ్యాయులు



నవతెలంగాణ-వర్ని

చందూర్ సర్పంచ్ కర్రం సాయిరెడ్డి జన్మదినం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఆయన్ను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. సర్పంచ్ ప్రభుత్వ పాఠశాలకు అండగా నిలబడి పాఠశాలల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. మన ఊరు మనబడి పాఠశాలకు వచ్చిన నిధులతో విద్యార్థులకు కావలసిన వసతులు కల్పించడంలో తనవంతుగా ఎంతో కృషి చేసి స్కూలును తీర్చిదిద్దారని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల పట్ల తల్లిదండ్రులు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ-ఎడపల్లి

పాఠశాలలో చదివే బాలబాలికల పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజకుమార్ అన్నారు. పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శనివారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నయావాదిలో గల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బాలబాలికలు పాల్గొన్నారు.

మహిళల భద్రతకోసం చర్యలు

- ఫోక్సో యాక్ట్ ప్రకారం 60 రోజులలో పరిశోధన పూర్తి చేయాలి
- నెలవారి సమీక్ష సమావేశంలో సీపీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

మహిళల భద్రత కోసం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని మహిళలకు అన్ని రకాల భద్రతల విషయంలో ఎల్లప్పుడూ సహకారం అందించాలని, ఫోక్సో యాక్ట్ ప్రకారం 60 రోజుల్లో పరిశోధన పూర్తి చేయాలని నెలవారి సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ నాగరాజు అధికారులకు, సిబ్బందికి సూచించారు. శనివారం పోలీస్ కార్యాలయంలోని మిని కాన్ఫరెన్స్ హాల్లో నిజామాబాద్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలలో నేరాల నియంత్రణ కొరకు సంబంధిత ఎ.సి.పిలు, సి.ఐలు, ఎస్.హెచ్.ఓలు ఎస్.ఐలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజామాబాద్‌లోని పోలీస్ స్టేషన్ల వారిగా పెండింగ్‌లో ఉన్న కేసులను క్షుణ్ణంగా సమీక్షించి త్వరితగతిన దర్యాప్తు ముగించడానికి తగిన సూచనలు ఇచ్చారు. అండర్ ఇన్వేస్టిగేషన్ కేసులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కోర్టులలో ఉన్న కేసుల త్వరితగతిన పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఇప్పటి వరకు జరిగిన నేరాలలో త్వరితగతిన పరిశోధన పూర్తిచేసి పెండింగ్ నేరాల శాతం తగ్గించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, ఆర్అండ్‌బీ, జాతీయ రహదారి 44 అధికారులతో కలిసి ఆటోలలో, జీపులలో సామర్థ్యానికి మించి ప్యాసింజర్లను ఎక్కకుండా కట్టుదిట్టమైన చర్య లు తీసుకోవాలన్నారు. మోటర్ వాహనాల యాక్టు ప్రకారంగా ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు భవిష్య త్తులో తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. మట్కా, గ్యాంబ్లింగ్, గంజాయి మొదలగు చట్టవ్యతిరేక కార్యాకలాపాలపై ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు, లాడ్జీలలో ఎప్పటికప్పుడు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. పెండింగ్లో ఉన్న ఎస్.బి. డబ్ల్యూస్‌పై ప్రత్యేకంగా డివిజన్ పరిధిలో టీమ్స్ ఏర్పాటు చేసి త్వరితగతిన ఎగ్జిక్యూట్ చేయుట గురించి సూచించారు. ముఖ్యంగా గ్రేవ్ కేసులలో చాలా రోజులలో పెండింగ్లో ఉన్న ఎన్.బి.డబ్ల్యూ చేయాలన్నారు. అవసరం అయితే ఎల్.ఓ.సి లు పెట్టాలన్నారు. సైబర్ మోసాల నియంత్రణ కోసం 1930 ఫోన్ నెంబర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎన్.డి.సి.యస్ యాక్టు ప్రకారం గంజాయిని పూర్తిగా అరికట్టుటకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని పోలీస్ స్టేషన్ పరిధులలో పెట్రోలింగ్ ముమ్మరం చేయడం, బీట్ ఏర్పాటు, రాత్రి సమయాలలో వాహనాలు తనిఖీ చేసి దొంగతనాల నివారణకు కృషి చేయాలన్నారు. ఎటువంటి చిన్న నేరాలు జరుగకుండా సంబంధిత అన్ని పోలీస్‌స్టేషన్ పరిధిలలో నిఘా వ్యవస్థ పటిష్ట పరచాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, డయల్ 100 ఫిర్యాదుల పట్ల త్వరితగతిన స్పందించాలని అన్నారు. సమావేశంలో నిజామాబాద్, బోధన్, స్పెషల్ బ్రాంచ్ ఎ.సి.పిలు కిరణ్ కుమార్, ప్రభాకర్‌రావ్, కె.ఎమ్.కిరణ్ కుమార్, జి.మధుసుధన్‌రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్స్ శ్రీశైలం, సి.సి.ఆర్.బి ఎస్.ఐ చాందయ్య, సి.ఐలు, ఎస్.ఐలు, ఐ.టి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీ నాగరాజు

ప్రొసిడింగ్ పత్రాలు అందజేసిన మంత్రి



కమ్మర్‌పల్లి : ప్రొసీడింగ్ కాపీలను అందజేస్తున్న మంత్రి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/ఏర్గట్ల

మండలంలోని హసాకొత్తూరు, నర్సాపూర్, కోనాపూర్ గ్రామాల్లో పలు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కోసం మంజూరైన నిధుల ప్రొసీడింగ్స్‌ను రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి శనివారం అందజేశారు. వేల్పూర్‌లోని తన నివాసంలో ఆయా గ్రామాలకు చెందిన కుల సంఘం సభ్యులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. మంత్రి తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి హసాకొత్తూరులో గురడి రెడ్డి కమ్యూనిటీ హాల్ కొరకు రూ.10లక్షలు, పద్మశాలి కమ్యూనిటీ హాల్ కొరకు రూ.4లక్షలు మంజూరు చేసి ప్రొసిడింగ్ పత్రాలను రెండు సంఘాల సభ్యులకు అందజేశారు. నర్సాపూర్ గ్రామానికి చెందిన మాదిగ కుల సంఘ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.5లక్షలు, కోనాపూర్ గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాల్ కోసం రూ.4లక్షల ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రేగుంట దేవేందర్, ఎంపీపీ అధ్యక్షురాలు లోలపు గౌతమి సుమన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, సర్పంచులు పెండే ప్రభాకర్, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పెరుమాండ్ల రాజాగౌడ్, కోనా సముందర్ సింగిల్ విండో చైర్మన్ సామా బాపురెడ్డి, వైస్ ఎంపీపీ కాలేరు శేఖర్, హసాకొత్తూరు ఉపసర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తెడ్డు కిరీటి, సొసైటీ వైస్ చైర్మన్ గడ్డం శ్రీధర్, బుక్య మోహన్, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, గురడి రెడ్డి సంఘం సభ్యులు, పద్మశాలి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల : ఏర్గట్ల మండల కేంద్రానికి చెందిన మూడు కుల సంఘాలకు, సంఘ భవనాల అదనపు పనుల కోసం మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి శనివారం ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఇందులో భాగంగా బర్మ వారి చిన్న సంఘానికి రూ.3 లక్షల 50 వేలు, బర్మ వారి నడిపి సంఘానికి రూ.3 లక్షల 50 వేలు, రజక సంఘానికి కిచెన్ షెడ్ నిర్మాణం కోసం రూ.4లక్షల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పూర్ణానందం, ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, సర్పంచ్ గుల్లే లావణ్య గంగాధర్, ఎంపీటీసీ జక్కని మధుసూదన్, పీఏసీఎస్ చైర్మన్ బర్మ చిన్న నర్సయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు తుపాకుల శ్రీనివాస్ గౌడ్, కుల సంఘాల పెద్దలు, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ముప్కాల్ : మండలంలోని ముప్కాల్ వీవోఏల భవనం కొరకు రూ.5 లక్షలు, ఐకేపీ భవనం 'మహిళా స్త్రీ శక్తి సమాఖ్య భవనం' మౌలిక సదుపాయాలకు రూ.లక్ష నిధులు మంజూరు చేసిన ప్రొసీడింగ్ కాపీలను వేల్పూర్‌లో మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి మండల సమాఖ్య తరపున జ్ఞాపికను బహుకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీ, పార్టీ మండలాధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, ఐకేపీ, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.



ఏర్గట్ల : ప్రొసీడింగ్ కాపీలను అందజేస్తున్న మంత్రి

పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవంలో సర్పంచ్ సక్కారం అశోక్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచి ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటికి అనుగుణంగా శ్రమించి చేరుకోవాలన్నారు. తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఉన్నతంగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగితే గ్రామం పేరు కూడా జిల్లా, రాష్ట్రస్థాయిలో మారుమోగుతుందన్నారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు చేసిన డ్యాన్సులు, నాటికలు, చప్పట్లతో కేరింతలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కస్తూరి విక్రమ్, ఎంపీటీసీ సభ్యురాలు తోట జ్యోతి మనోహర్, పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీనివాస్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బైకానీ ముఖేష్, అభివృద్ధి కమిటీ సదర్ మురళి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్, శంకర్‌గౌడ్, ఉపాధ్యాయులు కవిత, అర్చన, గౌతమి, లావణ్య, భారతి, రజిని, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రోబో ఫెస్ట్



మాట్లాడుతున్న డీఈఓ



టెక్ ట్రానికా రోబో ఫెస్ట్‌లో విద్యార్థులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాకతీయ విద్యా సంస్థలకు చెందిన కాకతీయ ఒలంపియాడ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభ చాటారు. కేఓఎస్ టెక్ ట్రానికా రోబో ఫెస్ట్ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.దుర్గా ప్రసాద్, గౌరవ అతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ అధికారి రఘురాజ్ హాజరయ్యారు. ముఖ్య అతిథులు విద్యాసంస్థల యజమానులు రజినీకాంత్, డైరెక్టర్లు రామోజీరావు, తేజస్విని కలిసి కేఓఎస్ టెక్ ట్రానికా రోబో ఫెస్ట్‌ను రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజలను చేసి ప్రదర్శనలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. కాకతీయ ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సుమారు 300 లకు పైగా ప్రయోగాలు తయారు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు కాకతీయ విద్యా సంస్థలు విద్యార్థుల కోసం రెండు రోజులు కేటాయించి ప్రదర్శనలు చూపించడం వాటిని వివరించడం పాఠశాల అధ్యాపక బృందానికి తల్లిదం డ్రులకు యాజమా న్యానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. పాఠశాల స్థాయి అనగా చిన్ననాటి నుండే విద్యార్థు లకు రోబోటిక్స్ పై ప్రయోగాలను తమకు నచ్చిన విధంగా తయారుచేసి ప్రదర్శించడం ఎంతో గొప్ప విషయం అన్నారు.

విశిష్ట అతిథి జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ అధికారి రఘు రాజ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఎంతో చక్కగా క్రమశిక్షణతో ఈ ఫెస్ట్ తమ ప్రదర్శనను ప్రదర్శించి ప్రతిభ కనబరిచినందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాకతీయ విద్యా సంస్థల చైర్మన్ యజమాని రజినీకాంత్ మాట్లాడుతూ.. రెండు రోజులపాటు నగరంలోని శ్రీరామ గార్డెన్ లో నిర్వహించే కెఓఎస్ టెక్ ట్రనిక రోబో ఫెస్ట్ మొదటి రోజు విద్యార్థులు చేసిన ప్రయోగాలు ఆకట్టుకున్నాయని తెలిపారు.



ప్రయోగాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

దేశ సంపదను దోచుకుంటున్న

దొంగలను పట్టుకోవాలి

- ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

దేశ ప్రజల సంపదను దోచుకుంటున్న దొంగలను పట్టుకోవాల్సిన బాధ్యత దేశ ప్రధానిదేనని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్ డిమాండ్ చేశారు. శనివారం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) జిల్లా 9వ మహాసభను జిల్లా కేంద్రంలోని నీలం రామచంద్రయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ మహాసభల ప్రారంభానికి ముందు ఐఎఫ్‌టీయూ జెండాను జిల్లా అధ్యక్షులు బి.భూమన్న ఆవిష్కరించారు. మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్ మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి అంటే ప్రజల కార్మికుల జీవన ప్రమాణాలు పెంచడం, మౌలిక వనరుల అభివృద్ధి చేయడం, ఆర్థిక అసమానతలు తగ్గించడమని, కానీ దేశ పాలకులు ఆవిధంగా చేయకుండా కొంతమంది దగ్గరే దేశ సంపదను దోచుకుని దాచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ అభివృద్ధిలో దేశ సంపదను సృష్టించడంలో కీలకమైన కార్మిక రంగంను నాశనం చేస్తూ కార్మికవర్గానికి వ్యతిరేకంగా నూతనంగా నాలుగు లేబర్ కోడ్ బిల్లులను తీసుకువచ్చి అసంఘటితం కాకుండా మోడీ కుట్ర చేస్తున్నారని విమర్శించారు. బడుగు బలహీన వర్గాల నుంచి ఎక్కువమంది శ్రామిక వర్గ జనాభా ఉందని అలాంటి శ్రామిక వర్గం వైపు పాలకుల ఆలోచన నిర్లక్ష్యంగా ఉందని, చాలీచాలనీ వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ లాంటి పథకాలను కనీసం పకడ్బందీగా అమలు చేయించలేని స్థితిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని అన్నారు. కేంద్రం పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర ధరలు రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్న కనీసం నియంత్రించడం లేదని, కార్మికులకు వేతనాలు పెంచడంలో, ధరలను నియంత్రించ డంలో విఫలమవుతు న్నారని అన్నారు. రాష్ట్రంలో గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ వర్కర్స్‌కు తగినంత వేతనాలు ఇవ్వకుండా విస్మరించి కనీస వేతనం రూ.18000 చేస్తానని చెప్పి నేటికీ అమలు చేయకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని అన్నారు. మరో అతిథి సీ పీ ఐ (యంయల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడుతూ.. దేశంలో ఆర్థికంగా సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న ఇంకా అసమానతలు పోవడం లేదని అన్నారు. అంబానీ, ఆదానీ ఆస్తులు వేలకోట్ల నుంచి లక్షల కోట్ల వరకు సంపద పెరుగుతున్న ప్రజల సంపద మాత్రం పెరగడం లేదని విమర్శించారు. మరో అతిథి అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఈ ప్రభుత్వాల ధమననీతిని కార్మిక వర్గం తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్మికుల శ్రమ దోపిడీకి పాల్పడుతున్న ప్రభుత్వాల సంగతి చూడాల్సిన సమయం ఆసన్నమైందని ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.భూమన్న, ఎస్.దాసు, జిల్లా నాయకులు బి.సూర్యశివాజీ, జెల్ల మురళి, కాజా మొహినుద్దీన్, ఎం.శివకుమార్, ఎల్.బి.రవి, వి.పద్మ, సుప్రియ, పోశెట్టి, శ్రీనివాస్, మోహన్, రాజు చిటెక్క, ప్రజా సంఘాల నాయకులు సాయిరెడ్డి, గౌతం, రాజేశ్వర్‌లు ప్రసంగించారు. వీరితో పాటు 200 మంది కార్మికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆకుల పాపన్న



సమావేశానికి హాజరైన పలువురు

మైనార్టీ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలోని మైనారిటీ మజిత్ సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు సంఘం సభ్యులు తెలిపారు. అధ్యక్షులుగా అబ్దుల్ మొకిద్, ఉపాధ్యక్షులుగా షేక్ మోహినుద్దీన్, సెక్రటరీగా మోహినుద్దీన్, కోశాధికారిగా షేక్ షబ్బీర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గం సభ్యులు అభివృద్ధికి పాటుపడతామని వాగ్దానం చేశారు. కార్యక్రమంలో ముస్లిం సంఘం పెద్దలు పాల్గొన్నారు.

నేడు జిల్లా మినీ జూనియర్ సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్

నవతెలంగాణ-ఆర్మూర్

నేడు పట్టణంలోని సాంఘిక సంక్షేమ పాఠశాల బాలుర క్రీడా మైదానంలో గుజరాతి గంగారం 9595 స్మారక మినీ-జూనియర్ (అండర్-12) బాల బాలికల సాఫ్ట్ బాల్ జిల్లా టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, ఆ ప్రిన్సిపల్ దుర్గారెడ్డి శనివారం తెలిపారు.

పోస్టల్ పథకాలపై అవగాహన

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని వేంపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ సిబ్బందికి, విద్యార్థుల తల్లిదండ్రులకు పోస్టల్ పథకాలపై అవగాహన కల్పించినట్టు పోస్టల్ మేల్ ఓవర్సీర్ యం.వో వంశీ తెలిపారు. కార్యక్రమంలో వేంపల్లి పోస్ట్‌మెన్ సరికెల సాగర్, రెంజల్ పోస్ట్‌మెన్ సత్యనారాయణ, నాగంపేట్ పోస్ట్‌మెన్ శ్రీనివాస్, పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నలంద పాఠశాలలో ఇంగ్లీష్ ఎక్స్‌పో

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని మామిడిపల్లిలో నలంద హైస్కూల్లో ఇంగ్లీష్ ఎగ్జిబిషన్ శనివారం నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల చార్ట్స్‌తో ఇంగ్లీష్ గ్రామర్‌లో గల బీ ఫాన్స్ డూ ఫార్మ్స్ హవ్ ఫామ్స్ ఆర్టికల్ సెంటెన్స్ ఫార్మేషన్ ఎలా రూపొందించి ఏ విధంగా నిజజీవితంలో ఎలా ఉపయోగిస్తారో ప్రదర్శించారు. ఇంగ్లీష్ డిబేట్‌ను నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ.. నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు ఆంగ్ల భాష అనేది చాలా ప్రాముఖ్యమైనదని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే ఇంగ్లీష్ నాలెడ్జ్ అవసరమని తెలిపారు. విద్యార్థుల నుంచి ఇంగ్లీష్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ సాగర్ మాట్లాడుతూ.. తెలుగు భాష మన రెండు రాష్ట్రాలకే పరిమితమని, హిందీ దేశభాష అని, ఇంగ్లీష్ అనేది అంతర్జాతీయ భాషని విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించాలంటే అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు పెంచుకోవాలంటే ఆంగ్ల పరిజ్ఞానం అత్యవసరమని తెలిపారు. బెస్ట్ ప్రాజెక్టు 1,2,3 సెలెక్ట్ చేసి నలంద యాజమాన్యం బహుమతి ప్రదానం చేశారు. ఈ ఇంగ్లీష్ ఎక్స్పోలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.ఐదు లక్షల ప్రొసీడింగ్ కాపీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మెంట్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన గంగపుత్ర సంఘం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఎస్‌డీఎఫ్ ఫండ్ నుంచి ఐదు లక్షల రూపాయల ప్రొసీడింగ్ కాపీని గంగపుత్ర సంఘం ప్రతినిధులకు శనివారం అందజేశారు. అనంతరం మిట్టపల్లి గ్రామంలో నెలకొల్పిన శ్రీకృష్ణ మందిరాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత వారమే ఈ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించినట్టు నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ తేలు గణేష్, శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి వడ్డేం నర్సయ్యతో పాటు గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మడిగెల నిర్మాణాలకు భూమిపూజ



మడిగెల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రంలోని సాలూర సహకార సంఘం ఆధ్వర్యంలో గోదాము ఆవరణలో శనివారం 4 మడిగెల సముదాయాల నిర్మాణాలకు సొసైటీ చైర్మెన్ అల్లె జనార్ధన్ శనివారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల సహకారంతో, సొసైటీ పాలకవర్గం కృషితో ప్రస్తుతం సొసైటీ లాభాలలో ఉందని తెలిపారు. దాంతో సొసైటీకి అదనపు ఆదాయం సమకూర్చాలనే ధ్యేయంతో సొసైటీ నిధుల నుంచి 14 లక్షల రూపాయలు వెచ్చించి 4 మడిగెల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే సొసైటీకి సంబంధించిన క్షేత్రంలో 14లక్షల రూపాయలతో రైతు సేవా కేంద్రం కోసం షెడ్ నిర్మాణం చేయటానికి నిర్ణయించినట్టు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళ, సాలూర ఎంపీటీసీ కండెల సవిత, ఐడీసీఎంఎస్ డైరెక్టర్ రాజాగౌడ్, డైరెక్టర్లు శివకాంత్ పటేల్, ముట్టెన్ గంగారాం, బచ్చు సాయులు, దేవేందర్ పటేల్, గ్రామ పెద్దలు వెంకట పటేల్, నాగరాజు, అశోక్ పటేల్, సొసైటీ కార్యదర్శి బస్వంత్‌రావు పటేల్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తన కొడుకు మృతి చెంది దాదాపు రెండు మాసాలు పూర్తవుతుందని, ఇప్పటివరకు ప్రభుత్వ పరంగా ఎలాంటి సహాయ సహకారాలు, అందలేదని విద్యార్థి తల్లి సఫియా బేగం ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మైనార్టీ గురుకుల పాఠశాలలో అనుమానస్పందంగా షేక్ సోఫియాన్ మృతి చెందాడని మైనార్టీ గురుకుల పాఠశాల అధికారులు మీడియా సమక్షంలో సూచించారని ఆమె అన్నారు. డిచ్‌పల్ల మండలం బర్దిపూర్ శివారులోని మైనారిటీ గురుకుల పాఠశాలలో చదువుతున్న సమయంలో ఇద్దరు విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో నా కొడుకు మృతి చెంది ఇప్పటికీ దాదాపు రెండు మాసాలు పూర్తి అయ్యిందని అన్నారు. గతంలో కొడుకు పుట్టిన ఐదు సంవత్సరాలకే భర్త అనారోగ్య కారణంచే మృతి చెందాడని, ఎంతో కష్టపడి కొడుకును ఉన్నత విద్య అభ్యసించడానికి మైనార్టీ గురుకుల పాఠశాలలో చేర్పించి కుటుంబానికి ఆసరాగా నిలుస్తాడన్న ధీమాతో చదివిస్తే, విద్యార్థుల ఘర్షణలో తన కొడుకు మృతి.. తనకు చీకటిని మిగిల్చిందన్నారు. ఎలాంటి దిక్కు లేని తనకు ప్రభుత్వం ఆర్థిక సాయంతో పాటు ఉద్యోగం కల్పించాలని కోరారు. సమావేశంలో బంధువులు పాల్గొన్నారు.